# ప్రాథమిక హక్కులు- ఆదేశిక సూత్రాలు

1. ప్రాథమిక హక్కులు- ఆదేశిక సూత్రాల మధ్య సంబంధాన్ని దేని ఆధారంగా పరిశీలిస్తారు?

జ: **సుప్రీంకోర్టు తీర్పులు**

2. సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల సంబంధాన్ని పరిశీలించి వివిధ దశలుగా విభ జించిన వారు?

జ: **ప్రొఫెసర్ జె.ఆర్. శివాక్**

3. ప్రొఫెసర్ జె.ఆర్. శివాక్ ప్రధాన రచన?

జ: Dynamics of Indian Government and politics

4. న్యాయ సమీక్ష విధానం ఎక్కడ ఆవిర్భవించింది? **జ: అమెరికా**

5. మన రాజ్యాంగంలో న్యాయ సమీక్ష గురించి తెలిపే అధికరణం? **జ:13**

6. న్యాయ సమీక్ష అంటే?

జ: **శాసనాల రాజ్యాంగ బద్ధతను పరిశీలించే అధికారం.**

7. ఏదైనా శాసనం రాజ్యాంగ విరుద్ధమైందని న్యాయస్థానం ప్రకటిస్తే దాన్ని న్యాయ పరిభాషికలో ఏమంటారు? **జ: అల్ట్రవైరస్**

8. ఇంట్రావైరస్ అంటే?

జ: **ఏదైనా శాసనం రాజ్యాంగ సమ్మతమైందని ప్రకటించడం.**

9. మనదేశంలో న్యాయసమీక్ష నిర్వహించిన మొదటి కేసు?

జ: **చంపకం దొరై రాజన్ వర్సెస్ మద్రాసు రాష్ట్రం కేసు 1951**

10. ఆదేశిక సూత్రాల అమలు నెపంతో ప్రాథమిక హక్కులను హరించరాదని సుప్రీం కోర్టు మొదట ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

జ: **చంపకం దొరై రాజన్ వర్సెస్ మద్రాసు రాష్ట్రం 1951.**

11. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా నష్టపరిహారం అనే పదాన్ని తొలగించి ధనం అనే పదాన్ని చేర్చారు?

జ: **25వ సవరణ 1972లో**

12. ప్రాథమిక హక్కులు అత్యంత పవిత్రమైనవి...కాబట్టి వీటిని సవరించడానికి, కుదించడానికి పార్ల మెంట్‌కు అధికారం లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

జ: **గోలక్‌నాథ్ వర్సెస్ పంజాబ్–1967**

13. గోలక్‌నాథ్ కేసులో తీర్పును ప్రకటించిన ప్రధాన న్యాయమూర్తి?

జ: **కోక సుబ్బారావు**

14. సుప్రీంకోర్టు న్యాయసమీక్ష, అధికారాన్ని కుదించిన రాజ్యాంగ సవరణలు?

**జ: 24, 25**

15. ఆదేశిక సూత్రాలను అమలు చేయాల్సి వస్తే అధికరణం 13 అడ్డురాదని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు? **జ: 24**

16. ఆదేశిక సూత్రాల్లోని 39(బి)(సి) ప్రకారం అధికరణాలు 14,19,31 లను అమలు చేయాలని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు? **జ: 25**

17. భారత రాజ్యాంగంలోని ఏ అంశమైనా మార్చే అధికారం పార్లమెంట్‌కు ఉంది. ఒక్క మౌలిక స్వరూపం తప్ప అని సుప్రీం కోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?

**జ: కేశవానంద భారతి వర్సెస్ కేరళ రాష్ట్రం-1973**

18. కేశవానంద భారతి కేసులో తీర్పు ఇచ్చిన ప్రధాన న్యాయమూర్తి?

**జ: జస్టిస్ యస్.ఎం. సిక్రి**

19. సుప్రీంకోర్టు న్యాయ సమీక్ష అధికారాన్ని పూర్తిగా కుదించిన రాజ్యాంగ సవరణ?

**జ: 42**

20. న్యాయ వ్యవస్థ, న్యాయసమీక్ష అధికారాన్ని యథావిధిగా పునరుద్ధరించిన రాజ్యాంగ సవరణ?

**జ: 44**

21. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు సమ ప్రాధాన్యం ఉంది. ఇవి ఉమ్మడిగా సామాజిక విప్లవానికి ప్రతీక. కాబట్టి ఒక దానిపై మరొకటి ఆధిపత్యం కొనసాగించరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

**జ: మినర్వమిల్స్ వర్సెస్ ఢిల్లీ ప్రభుత్వం 1980**

22. మినర్వమిల్స్ కేసు సమయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?

**జ: జస్టిస్ వై.వి. చంద్రచూడ్**

23. వ్యక్తిగత ఆస్తిని ప్రజా ఉపయోగం కోసం తీసుకున్నపుడు తగిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఏ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది?

**జ: బెల్లా బెనర్జీ వర్సెస్ పశ్చిమ బెంగాల్**

24. Indian Government and Politics గ్రంథ రచయిత?

**జ: జె.సి. జోహరి**

25. Introduction to the constitution of India గ్రంథ రచయిత?

**జ: దుర్గాదాస్ బసు**

26. రిజర్వేషన్లు 50 శాతం మించరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

**జ: ఇంద్రసహాని వర్సెస్ భారత ప్రభుత్వం 1992**

27. రిజర్వేషన్లు 50 శాతం మించరాదని సుప్రీం కోర్టు తొలిసారి ఏ కేసులో తీర్పు నిచ్చింది?

జ: **బాలాజీ వర్సెస్ మైసూరు రాష్ట్రం 1963**

28. SC, ST లకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?

జ: **85వ రాజ్యాంగ సవరణ 2001**

29. OBC లకు వృత్తి విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన రాజ్యాంగ సవరణ?

జ: **93వ రాజ్యాంగ సవరణ 2006**

30. ప్రజావాజ్యాల చట్టానికి మాతృదేశం?

జ: బ్రిటన్

31. మనదేశంలో ప్రజావాజ్యాల చట్ట అభివృద్ధికి తోడ్పడిన ప్రముఖ న్యాయమూర్తి?

జ: **జస్టిస్ భగవతి**

32. మైనార్టీ విద్యాసంస్థల నిర్వహణలో ప్రభుత్వం జోక్యం చేసుకోరాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు నిచ్చింది? **జ: ఆల్‌సైంట్స్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్**

33. చట్టం ముందు అందరూ సమానులే అనే పదాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు? **జ: బ్రిటన్**

34. సమన్యాయ పాలన సిద్ధాంత రూపకర్త? **జ: ఏవీ డైసీ**

35. ఏవీ డైసీ ప్రధాన రచన?

జ: The law of the constitutions

36. చట్టంతో సమాన రక్షణ అనే పదాన్ని ఎక్కడి నుంచి గ్రహించారు?

జ: **అమెరికా**

37. అన్ని సందర్భాల్లో సమానత్వం పాటించడం సాధ్యంకాదు. సమాన స్థితిలో మాత్రమే సమానత్వం పాటించొచ్చు అని సుప్రీం కోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

జ: **చిరంజిత్ లాల్ వర్సెస్ భారత ప్రభుత్వం**

38. న్యాయ సమీక్ష అధికారం రాజ్యాంగ మౌలి క స్వరూపంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

జ: Chandra kumar case 1997

39. మైనార్టీ విద్యాసంస్థల్లో 50 శాతం సీట్లు మైనార్టీయేతరులకు రిజర్వ్ చేయాలని సుప్రీంకోర్టు ఏ కేసు లో తీర్పునిచ్చింది?

జ: St. Stephen's college case 1992

40. సమాఖ్య విధానం (Fedaration) రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది? **జ: S.R. బొమ్మయ్ కేసు –1995**

41. హిందూమత చట్ట ప్రకారం పెళ్లి చేసుకొని, మరోపెళ్లి చేసుకోవడానికి ఇస్లాం మతం స్వీకరించ రాదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?

**జ:సరళ ముద్గల్ కేసు– 1995**

42. విద్య హక్కు కూడా ప్రాథమిక హక్కు ఐనప్పటికీ అది జీవించే హక్కులో అంతర్భాగమేనని ఏ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది? **జ: ఉన్నికృష్ణన్ కేసు –1993**
43. వెట్టి చాకిరి జీవించే హక్కుకు భంగం కలిగిస్తుందని ఏ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది?

**జ: నీరజ చౌదరి కేసు –1984**

44. ఏ అధికరణం ప్రకారం హక్కుల పరిరక్షణకు హైకోర్టు రిట్లను జారీ చేస్తుంది?

**జ: అధికరణం –226**

45. ఆదేశిక సూత్రాలు ఎక్కడ ఆవిర్భవించాయి? **జ: రోమ్ మధ్యయుగ కాలంలో**
46. ఆదేశిక సూత్రాలు... కేంద్ర–రాష్ట్రాలు; రాష్ట్రపతి–ప్రధాని; గవర్నర్–ముఖ్యమంత్రిల మధ్య వివాదాలకు కారణమవుతాయని పేర్కొన్న వారు? **జ: కె. సంతానం**
47. నిర్దేశిక నియమాలను 1935 చట్టం ద్వారా వెలువడిన Instrument of Instructi-ons తో పోల్చిన వారు?

**జ: బి.ఆర్. అంబేద్కర్**

48. న్యాయ సంరక్షణ లేని హక్కులుగా వేటిని పేర్కొంటారు?

**జ: ఆదేశిక సూత్రాలు**

49. రాజ్యాంగం ఆదేశిక సూత్రాలను అమలు చేయాలని ఎవరిని ఆదేశిస్తుంది?

**జ: కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలను**

50. ఆదేశిక సూత్రాల లక్ష్యం?

**జ: భారతదేశాన్ని సంక్షేమ, ఆదర్శ, ఉత్తమ రాజ్యంగా నిర్మించడం.**

51. నిర్దేశిక నియమాల స్వభావాలు, లక్ష్యాన్ని బట్టి మూడు రకాలుగా విభజించిన వారు? **జ: ప్రొఫెసర్ ఎం.పి.శర్మ**
52. ఏ రకమైన ప్రజాస్వామ్య సాధనకు ఆదేశిక సూత్రాలు తోడ్పడుతాయి? **జ: ఆర్థిక ప్రజాస్వామ్యం**
53. ఏ అధికరణం భారతదేశాన్ని, సంక్షేమ రాజ్యంగా ప్రకటించింది. **జ: 38**
54. వృద్ధాప్య భృతి పథకాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం? **జ: ఆంధ్రప్రదేశ్ –1987**
55. ఆర్థిక ప్రజాస్వామ్య సాధన కోసం భౌతిక సంపదను వికేంద్రీకరించాలని ఏ అధికరణం పేర్కొంటుంది? **జ: 39**
56. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్న అధికరణం?

**జ: 40**

57. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి దోహదం చేసిన అధికరణం? **జ: 41**
58. మాతృత్వ ప్రయోజన చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? **జ: 1961లో**
59. చెడు అలవాట్లకు లోను కాకుండా యువతను నిరోధించాలని పేర్కొంటున్న అధికరణం?

జ: అధికరణం-39

60. ఆదేశిక సూత్రాలకు న్యాయ సంరక్షణ లేదని తెలిపే అధికరణం? జ: 37

61. సహకార సామ్యవాద స్థాపనకు ఆదేశిక సూత్రాల్లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చిన నిబంధన? జ: 43 (ఎ)

62. లౌకిక వాదం బలోపేతానికి దోహదపడే ఉమ్మడి సివిల్ కోడ్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొంటున్న అధికరణం? జ: 44

63. బలహీన వర్గాల విద్య, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొనే అధికరణం?

జ: 46

64. ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు పదార్థాలను నిషేధించాలని పేర్కొనే అధికరణం? జ:47

65. మద్యపాన నిషేధాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రం? జ: గుజరాత్

66. భారతదేశ వారసత్వాన్ని, చారిత్రక ప్రదేశాలను రక్షించాలని పేర్కొంటున్న అధిక రణం? జ: 49

67. కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయ శాఖను వేరుచేయాలని పేర్కొనే అధికరణం? జ: 50

68. ప్రపంచ శాంతికి దోహదం చేసే అధికరణం? జ: 51

69. ఆదేశిక సూత్రాలను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ అధికరణాల్లో చేర్చారు?

జ: 39(ఎ), 43(ఎ),48(ఎ)

70. వెట్టిచాకిరి నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? జ: 1976లో

71. రాజ్యాంగానికి ఆదేశిక సూత్రాలు ప్రాణం పోస్తాయని పేర్కొన్న వారు?

జ: L.M.సింఘ్వి

72. సామ్యవాద సమాజ స్థాపనకు 20 సూత్రాల పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు? జ: 1975లో

73. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ భరణాలు రద్దు చేశారు? జ: 26వ సవరణ -1971

74. ఉచిత న్యాయ సలహా కోసం లీగల్ సర్వీసుల చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? జ: 1987

75. గ్రామీణ అభివృద్ధి కోసం సమాజ అభివృద్ధి పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

జ: 2-10-1952

76. జవహర్ రోజ్‌గార్ యోజన పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు? జ: 1989

77. వన్యమృగాల పరిరక్షణ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? జ: 1972

78. జాతీయ అటవీ విధానాన్ని ఎప్పుడు రూపొందించారు? జ: 1988 లో

79. జలయజ్ఞానికి స్ఫూర్తిని ఇచ్చిన అధికరణం జ: 48

80. అంటరానితనం నిషేధ చట్టాన్ని పౌరహక్కుల చట్టంగా ఎప్పుడు మార్చారు?జ: 1976లో

81. ఎస్సీ,ఎస్టీలపై అకృత్యాల నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు? జ: 1989లో

82. ఎస్సీ, ఎస్టీల కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ: 1990లో- 65 సవరణ ద్వారా